# స్నేహం!

రచన : శ్రీమతి వసంతా రామానుజం



(రచయిత్రి)

మానవ జీవితం ఎంతో ముఖ్యమైనది. అందు ప్రతివాడు తనకు కావలసినది ఎన్నుకొంటాడు. వారి హృదయాలలో కరుణ, ఆప్యాయత, అనురాగం అంతా కలిసిన వ్యక్తిలాగ మూర్తీభవించుతూ వారి జీవితాన్ని సుఖంగా మలచుకొంటారు.

పుట్టినప్పుడు తల్లి తోడై తల్లి పాలు త్రాగి ఎదిగి పెద్దవాడుగా మారుతారు. తరువాత తండ్రి సహాయ సహకారంతో బాగుగా చదువుకొని, అభివృద్ధిలోకి వస్తాడు.

అటు తర్వాత ప్రేమాభిమానాలు గల పెండ్లియనే బంధంతో ముడి వడి ఒకరి నొకరు మనసు విప్పి వారివారి బాధలు, సుఖాలను తెలుపుకొంటారు. అలాగే రాధాదేవి పుట్టినప్పటినుండి తల్లి తండ్రుల ఒడిలో పెరిగినను, పెండ్లి అనే బంధమువలన ఒక మంచి మనసున్న భర్తను ఎన్నుకొని తన జీవితాన్ని మూడు పూవ్వులు ఆరుకాయలుగా మలచుకొన్నది.

రాధాదేవికి ఆస్తిపాస్తులు ఒకప్పుడు ఉండేది కాని అవి అంతా తండ్రితో పాటే కాలగర్భంలో కలసి పోయింది. అయినా రాధ భయపడలేదు. తన భర్తే తనకు దైవము సర్వస్వం అంటూ వారి నీడలో వుంటూ, వారు తెచ్చే జీతంరాళ్ళతో సంసారాన్ని నడుపుకొంటూ వస్తుండేది.

రాధ తన కుటుంబములో కలతలు, బాధలకు తావులేకుండా వుండాలని, గవర్నమెంటువారు చెప్పిన విధంగా 'చిన్న కుటుంబమే చింత లేని కుటుంబము' అన్నట్లుగా ఇద్దరు పిల్లలు పుట్టగానే ఆపరేషన్ చేయించుకొన్నది. ఇద్దరు ఆడ పిల్లలు. ప్రియ, సుధ, ప్రియ 10వ తరగతి చదువుతుంది. సుధ 8 వ తరగతి చదువుచున్నది.

ఆ రోజు రాధాదేవి ఉదయం 9 గం॥లు లోగానే తన పిల్లలకు స్నానంచేయించి తలదువ్వి ముస్తాబు చేయించింది. తన భర్తను త్వరగా లేపి వారిని రెడీ చేయించింది. రాధాదేవి భర్త నేషనలు బ్యాంకులో అకౌంటెంటుగా పని చేస్తున్నాడు.

తన భర్తకు పిల్లలకు టిఫన్ పెడుతూ, 'ఏమండి నా స్నేహితురాలు సుజాత అమెరికానుండి వచ్చింది. వారి ఇంటికి యీ రోజు భోజనానికి వస్తామని చెప్పాము గుర్తుందా! అందుకని మీరు పిల్లలు, ఈ రోజు మద్యాహ్నం సెలవు పెట్టి అక్కడకు రండి అన్నది.

ప్రసాదరావు టిఫన్ తింటూ 'వద్దు రాధా! నీవు నీ స్నేహితురాలు చాలా రోజులకు కలుసుకొంటున్నారు. మద్యన నేను ఎందుకు. అయినా బ్యాంకులో ఆడిట్ జరుగుతుంది. పైగా పిల్లలకు పరీక్షలు కుడా జరుగుతుంది. నీవు వెళ్లు నేను పిల్లల్ని చూచుకొంటాను.

సాయంత్రం ఆఫీసు వదలగానే స్కూటర్‌లో పిల్లల్ని యింటికి తీసుకువస్తాను, చాలా రోజులకు తర్వాత కలిసే స్నేహితులు, ఏమేమో మాట్లాడుకొంటారు. వారి మనసులో ఎన్నో ఆలోచనలు వుంటుంది. అని టిఫన్ పూర్తి చేసి ప్రసాదరావు ఆఫీసుకు పోవడానికి సిద్ధమయ్యాడు.

రాధాదేవి మద్యాహ్నం భోజనానికి టిఫన్ కేరియర్‌లో

కట్టి పిల్లలకు యిచ్చింది. స్కూటర్‌లో ప్రసాదరావు కూర్చోనగానే పిల్లలిద్దరు వెనక సీటులో కూర్చొన్నారు పిల్లలు. అమ్మకు టాటా చెపుతూ వుండగానే స్కూటర్ స్టార్ట్ అయి కనుచూపు మేరల్లో వెళ్ళిపోయింది.

రాధాదేవి యింటి తలుపులు జాగ్రత్తగా వేసి తాళ్ళం వేసి కాంపౌండు దాటి రోడ్డుమీదకు వచ్చింది. ఇంతలో ఒక ఆటోరిక్షా అటు రావడంతో ఆపి లోన కూర్చోని గాంధినగర్ 216 యింటికి పోని, అన్నది. అంతే ఆటో వేగంగా పోసాగింది.


ఆటో ఎంత వేగంగా పోతూవుంటేను మనసు ఎప్పుడో సుజాత దగ్గరకు వెళ్ళిపోయింది.

X X X

ఆ రోజు సెంట్రల్ స్టేషన్‌లో చాలా జనం వుంది. బొంబాయి మద్రాసు మైలు యింకా కొద్ది క్షణాల్లో వస్తుందని మైక్‌లో తెలిపారు. రాధాదేవి తన పిల్లలు, భర్త యీ రైలులో వస్తారని తెలుపడంవలన వారికోసం ఎదురు చూస్తూ వుండసాగింది.

భయంకరమైన శబ్దం చేసుకొంటూ బండి ప్లాట్‌ఫారం మీద ఆగింది. ఇంతలో దిగేవాళ్ళతో జనం నిండిపోయింది. రాధాదేవి ఒక్కొక్క కంపార్టుమెంటును చూచుకొంటూ వెళ్ళింది. ఇంతలో 'అమ్మా...అమ్మా!' అంటూ ప్రియ

With best compliments from :



టర్నర్

పనిముట్లు, మీకు పనితనములో
గ్యారంటీనే కాక అత్యుత్తమమైన
పేరునూ తెస్తుంది.

ఛాలెంజర్

సబ్‌మెరిసబుల్ పంపులు
95, 130 మరియు
140 M.M. O.D. లోల.

TURNER ENGINEERING COMPANY
775, P. N. Palayam - Coimbatore . 641 037
Phone. 32962

సుధ అరవడంవలన గబగబవెళ్ళి అప్యాయంగా చేరదీసింది. ఇద్దరు అమ్మను కౌగిలించుకొని ముద్దు పెట్టుకొన్నారు. చాలా రోజుల తర్వాత చూచిన రాధకు తనకు తెలియ కుండానే కన్నీరు కారుస్తూ వారిమీద ముద్దుల వర్షం కురి పించింది.

ఇంతలో ప్రసాదరావు సూట్ కేస్ సామాన్లు తీసుకొని కంపార్టుమెంటు బయటకు రావడంతో రాధాదేవి అనురా గంగా 'బాగున్నారా!' అని పలకరిస్తూ సూట్ కేసును తాను తీసుకొన్నది.

ఇంతలో వెనకనుండి రాధాదేవి బుజంమీద చెయ్యి వేయడంతో ఆశ్చర్యంతో తన కండ్లను తానే తమ్మలేక పోయింది. 'సుజాత! ఎన్నాళ్ళకు కనిపించావు. నా పిచ్చి సుజాత' అంటూ సూట్ కేసు క్రింద వుంచి ఒకరినొకరు కౌగలించుకొన్నారు. ఆప్యాయంతో శరీరమంతా తడిమింది రాధాదేవి.

వెంటనే తన లోకానికి వచ్చి 'సుజా! వీరు నా భర్త ప్రసాదరావు. ఇక్కడ బ్యాంకులో ఎకౌంటెంటుగా వుంటు న్నారు. వీరు నా పిల్లలు ప్రియ, సుధ అన్నది.

సుజాత ప్రసాదరావుకు నమస్కారం చేస్తూ 'బావగారు, రాధ నేను ప్రాణస్నేహితులం.' మా యింటిలో వుంటూ నాకు ప్రేమను పంచిపెట్టింది రాధ. ముఖ్యంగా నా జీవితా నికి వెలుగు చూపింది. అని ఏదో అంటూ వుంటే రాధ ముఖం త్రిప్పుకొంటూ 'అవన్నీ ఏమీ లేదండి!' సుజాత మనసు చాలా సున్నితమయింది. ఏది అడిగినా లేదను కుండా యిచ్చే స్వభావం.

అంటూ 'సుజా! నీ సంగతి ఏమి చెప్పలేదు' అనగానే ఏమని చెప్పమంటావు రాధ. నీవు నేను యిరువురం B.Sc. చదువుకొన్నాము. అటు తర్వాత నీవు సంసారంలో సెటిల్ అయ్యావు. నేను పై చదువులు చదివి డాక్టరు అయ్యాను. అమెరికాలో ప్రాక్టీసు చేస్తున్నాను అన్నది.

రాధ కౌగలించుకొని నా సుజాత డాక్టరు అని చెపుతూ వుంటే నాకు ఎంతో సంతోషంగా వుంది. అని కన్నీళ్ళు కార్చింది.

ప్రసాదరావుగారు వైపు తిరిగి 'బావగారు! రాధ నా స్నేహితురాలే కాదు. అమ్మగా, అక్కలాగా నా జీవితాన్ని

## శుభాకాంక్షలు !

సంపాదకులకు—

పత్రికను నడపడ మనేది మాటలతో పనికాదు అటు వంటి దానిని ఒకే చేతిమీద యాభై సంవత్సరాలు నడిపిన మీ కృషికి, అకుంఠితదీక్షకు ధన్యవాదాలు.

నెల నెలా పత్రికను ముస్తాబు చేస్తూ దీపావళి, జన్మదిన సంచికలకు కావలసిన హంగులను కూర్చి ప్రత్యేక సంచిక లుగా వెలువరించడం అనేది చాల ఆనంద దాయకమైన విషయం. కలంపట్టి యేదో రాద్దామని ముందు కొచ్చిన రచయితలకు నిరుత్సాహమివ్వకుండా మీరు ఒక రచయితే నని వారిని ఆదరించి కృషియిచ్చిన మీకు మీ (మా) పత్రికకు ధన్యవాదాలు 'కథాంజలి' వజ్రోత్సవమే కాకుండా శత సంవత్సరోత్సవం కూడా జరుపుకోవాలని ఆశించి ఈ స్వర్ణోత్సవ శుభసందర్భంగా యివే మా శుభాకాంక్షలు.

ఇట్లు,
మీ రాయప్రోలు వామనమూర్తి
టీచర్—ధారపాలెం

With Best Compliments From :



SARADA BANIANS
SARADA KNITTING MILLS
TIRUPUR-638 602.
Phone : 23243, 26989

With Best Compliments From :

METRO

SUPER WASH....

AUTOMATIC

REVERSIBLE

CLOTH WASHER

Manufacturers :— Phone : 32396

METROPOLITAN INDUSTRIES

72, SASTRY ROAD : : COIMBATORE-641 009

తీర్చిదిద్దింది' నేను బుధవారం మరలా ఫారిన్ వెళ్ళిపోతాను. మీరు పిల్లలు బుధవారం నా యింటికి రండి. అని అడ్రసు కార్డుతీసి యిచ్చింది.

'అమ్మా గాంధీనగర్ 216 యిల్లు వచ్చింది' అని టాక్సీ డ్రైవరు అనడంతో రాధాదేవి యీ లోకానికి వచ్చి డబ్బులిచ్చి ఇంటిలోనికి వెళ్ళింది.

ఇంతలో సుజాత 'రా రాధ రా' అని స్వాగతం పలికింది. ఇద్దరు కౌగలించుకొంటూ సుజాత, రాధా నిన్ను చూడగానే నాకు పెన్నిధి దొరికినట్లు వుంది. ఎన్నాళ్ళు అయిందో మనం కలిసి అని కన్నీళ్ళు కార్చింది.

రాధ 'ఛ ఏమిటది' అని కన్నీళ్లు తుడిచింది సుజాత. బావగారు ఫోన్ చేశారు. తాను రాలేనని నా రాధను పంపుతున్నాను, ఏమీ అనుకోవద్దని తెలిపారు అన్నది.

ఇంతలో పనిమనిషి రావడంతో 'ఇదిగో సీతాలు మేమిరువురం మేడమీద వుంటాము. ఎవరైనా వస్తే తెలియజెయ్యి అని "రా రాధ" అని చెయ్యి పట్టుకొని లాగుతూ యిరువురు సుజాత బెడ్‌రూములోనికి వెళ్ళారు.

సుజాత తన రూంను ఇంద్రభవనంలాగ తీర్చిదిద్దింది తన స్నేహితురాలికోసం.

రాధ సుజాత యిరువురు పడక గదిలోకి వెళ్ళి వారి చిన్ననాటి కాలేజి అనుభవాలు. వారి జీవితంలో జరిగిన సంఘటనలు గురించి ముచ్చటిస్తూ వుండిపోయారు. తన బాల్యస్నేహితురాలి కోసం ఆ గదిలోనే టిఫను, కాఫీలు అక్కడనే ఏర్పాటు చేసింది. తన స్నేహితురాలు యిచ్చిన వాటిని ప్రేమతో కాదనలేక తినసాగింది రాధ.

బెడ్డుమీద కూర్చొని రాధ 'సుజాత నీవు నా గురించి తెలుసుకున్నావు. కాని నీ గురించి, నాన్నగారి గురించి ఏమి చెప్పలేదు' అని ప్రశ్నించింది.

సుజాత తన ప్రాణంలో ప్రాణమైన రాధ ఒడిలో తల వుంచి పడుకొని "ఏమి చెప్పమంటావు రాధ! నా జీవితమే ఎడారిలాగ అయిపోయింది. నీవు నేను 8 వ తరగతినుండి B.Sc. వరకు కలిసి చదువుకున్నాము. విద్యార్థి జీవితంలో ఏ బాధలు లేకుండా సంతోషంగా వుండిపోయింది. అటు తర్వాత నీవు చదువు మాని మీ గ్రామానికి వెళ్ళిపోయావు. నాన్న పట్టుదలతో డొనేషన్ లక్షరూపాయలు కట్టి బెంగళూరులో డాక్టరు కావడానికి నన్ను పంపించి, మెడికల్ కాలేజిలో సీటు తెప్పించారు.

నేనుకూడ పట్టుదలతో నాన్నగారి కలలు పండించాలని

కష్టపడి మెడిసన్ చదివి డాక్టరు అయ్యాను. అంతటితో వూరుకోనక నాన్న తనకు ఆరోగ్యం బాగులేదని, తన దూరపు చుట్టమైన డాక్టరు వేణుగారితో నా జీవితానికి ముడి వేశారు. ఇరువురము అమెరికాలో బాగా సంపాదించాము. మా జీవితం ఎంతో హాయిగా, పచ్చగా సాగిపోయింది.

3 సంవత్సరాలు తర్వాత నా భర్త గుండె జబ్బుతో ఈ లోకం వదలి వెళ్ళిపోయారు. ఆ షాక్‌తో నాన్న నన్ను ఒంటరిదాన్ని చేసి వెళ్ళిపోయారు అని చెప్పుకుపోయింది.

రాధ సుజాత పరిస్థితిని చూచి తాను కన్నీళ్ల కారుస్తూ తలను ఆప్యాయతగా నిమరసాగింది.

సుజాత కన్నీళ్ల తుడుచుకొంటూ వారు నాకు యిచ్చిన ఆస్తి ఒక బాబు కలిగాడు. వాణ్ణి చూసుకొంటూ నా జీవితాన్ని గడుపుతున్నాను అని తన కష్టాలును తెలిపింది.

ఇంతలో పని మనిషి సీతాలు వచ్చి 'అమ్మా గంట కావస్తుంది. భోజనం, చేసి మీరు ఏరొడ్రోమ్‌కు 4 గంటలకు వెళ్లాలి' భోజనం యిక్కడకు తీసుక వచ్చేదామ్మా, అని జవాబుకోసం ఎదురు చూచింది.

వెంటనే సుజాత, యిక్కడకు భోజనం తీసుకారా! యిద్దరం యిక్కడనే భోజనం చేస్తాము అన్నది. సుజాత టేబుల్‌మీద అన్నం వడ్డిస్తూ 'రాధ! ముఖ్యంగా చెప్పాలంటే నీవలనే నా జీవితం చిగురించింది. నాలోను ఒక పట్టుదల ఏర్పడింది...' అది పరీక్షలు జరిగేరోజులు. ఇరువురు ఇంటర్ 2వ సం॥ము చదుతున్నారు. సుజాతకు పుస్తకాన్ని తీసి చదవాలన్న విసుగు. ఎప్పుడు చెస్ ఆడడము. సినిమా పాటలు కేసెట్ ద్వారా వింటూ గడపసాగింది.

ఒక రోజు రాధ 'సుజాత పరీక్షలకు యింకా నాలుగు రోజులు వుంది.'

ఇలా అల్లరిగా తిరగొద్దు చదువుకో అని బుజ్జగిస్తూ చెప్పింది. కాని వినకుండా తనదారిన తాను తిరుగసాగింది.

రాధ, సుజాత తండ్రితో 'బాబాయి గారు! సుజాత నా చెల్లెలు లాగ చూస్తున్నాను. కాని అది పరీక్షలు అని చూడకుండా, గెంతు లేస్తూ, పుస్తకం తీయటంలేదు. కనీసం రోజుకు ఒక గంటసేపు అయినా. చదవటంలేదు. అని తెలిపింది.

సుజాతను కట్టె తీసి, కోపంతో వాళ్ళ నాన్న బాదాడు. అంతే ఆ రోజు రాత్రి సుజాతకు జ్వరం వచ్చి మంచాన్న పడింది పాపం.

రాధ తనవల్లనే కదా వాళ్ళ నాన్న కొట్టాడు. తలదాచు

*With Best Compliments From :*

**Bharath Textiles**

Manufacturers of :

ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS,

P. B. No. 19, Behind Royal Theatre,

BHAVANI — 638 301.

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమైనది.

వాడిన ప్రతివారూ పదేపదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

## కథాంజలికి విజయాస్తులు

"కథాంజలి" సచిత్ర మాసపత్రిక 50 సంవత్సరాల్ని విజయవంతంగా పూర్తిచేసుకుంటూన్న శుభసమయంలో ఆ పత్రికా వ్యవస్థాపకుడూ, సంపాదకుడైన శ్రీ పి. ఎన్. రాఘవాచారిగారిని మనఃపూర్వకంగా అభినందిస్తున్నాను.

శ్రీ రాఘవాచారిగారు తాను ఒక వ్యక్తిగా గాక, ఒక వ్యవస్థగా 'కథాంజలి' పత్రికను తీర్చిదిద్దటంలో అనన్యమైన కృషిని సలిపాడు. కుటీరపరిశ్రమగా ఆవిర్భమైన ఏ కథాపత్రిక పట్టుమని పది సంవత్సరాలు వెలువడని యీ దుర్భర దుస్పృహ పరిస్థితుల్లో రాఘవాచారిగారు తమ భుజ సలావిధులపై–యీ పత్రిక భూరి నిర్వహణా భారాన్ని నిడుకుని 50 సంవత్సరాల సంచికను వెలువరించడం బహుధా ప్రశంసనీయం. ఇలాగే 'కథాంజలి' నూరు సంవత్సరాల పండుగను కూడా చేసుకోవాలని మనః పూర్వకంగా కోరుకుంటున్నాను.

ఇట్లు,

గోపేటి శ్రీ రామారావు–అశోక్‌నగర్, మద్రాసు-౮౩.

కోడానికి వచ్చిన పెత్తనం ఏమిటి? సీమంతుల బిడ్డ ఫైల్ అయి మరల సంవత్సరం చదువుతుంది అనుకొన్నది.

మంచంమీద పడుకొని నిద్రిస్తున్న సుజాతని ఐదు నిమిషాలు చూసి, పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక సుజాతను కౌగలించుకొని ఏడుస్తూ "నన్ను క్షమించు సుజాత నా వలనే నీకు యీ కష్టం వచ్చింది. నేను పాపిష్టిదాన్ని" అని యింకా ఏవేవో అంటూ ఏడ్చింది.

సుజాత, రాధ అలా ఏడుస్తూ అంటూవుంటే తాను కన్నీళ్ళు కారుస్తూ 'ఏమిటి రాధ! నీవు నా మంచిని కోరావు. ఎందుకు ఏడుస్తావు నీ మీద నాకు కోపంలేదు' అని కన్నీళ్ళు తుడిచింది.

"రాధ! నీమాట ప్రకారం నడచుకుంటాను. నీవు చెప్పినట్లు బుద్ధిగా చదువుకొని ఫస్టు క్లాసులో పాస్ అవుతాను అని ఓదార్చింది."

ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. మూడవ రోజు ఇంగ్లీషు పరీక్ష. సుజాత ముందురోజు రాధను చూచి రాధ! నాకు వళ్ళు వేడిగా వుంది. నీవు ఇంగ్లీషు చదివావంటే నేను విని గ్రహిస్తాను నీకు అర్థమౌతుంది. నీవలన నేను చదువుకొన్నట్లు వుంటుంది అన్నది.

అంతే రాధ సంతోషంగా యింగ్లీషు ప్రశ్న జవాబులు

*With Best Compliments From :*




మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన
ఆకులతో, నిపుణులైన పనివారలచే
తయారు చేస్తున్నాము

★

మల్లీస్సేరీ బీడీలు

★

అత్యుత్తమమైనదని లక్షలాది
ప్రజలు వాడుతున్నారు.

Grms : " Mallisseri ' Phone : 24031

**Malliseri Beedi Works**

SULLIVAN STREET : : COIMBATORE-641 001.

With best compliments from :

Regd No 6233

USE ALWAYS
JG
BANIANS
JEYA GANESH, KNITTING CO
171, KUMARAN ROAD, TIRUPUR - 638601.

Phone : 21852

o కలర్ బనియన్లు, o డోరియా, o జెట్టీలు.

వినిపించి ఆ రోజు రాత్రి అంతా చెప్పింది. మరుసటిరోజు రాధకన్న సుజాత పరీక్ష బాగుగా రాసింది. రిజల్సులో ఫస్టు క్లాసు వస్తు ఇంగ్లీషులో 96 మార్కులు రాధ కన్న ఎక్కువ తీసింది. అందుకు రాధ సంతోషంతో పొంగిపోయింది.

"హేయ్ రాధ ఏమిటి ఆలోచిస్తున్నావు" అని భుజంపట్టి వూపుతూవుంటే ఆమె యీ లోకానికి వచ్చి 'ఏమిలేదు సుజాత చదివిన దానికన్న చిన్న నీవు మంచి మార్కులు తీశావు అందుగురించి ఆలోచించాము" అంది.


'అవును రాధ నీవు నా బాగు గురించి ఆలోచించావు. కాని నేను నీవు వినిపించిన ప్రతిఒక్కటి నా మెదడులో నిలుపుకొన్నాను. అందువలన ఆనాటినుంచి నాకు ఏమీ వయసు కాలేదని. కష్టపడి చదవాలని. 24 గంటలు సేపు దినానికి వుంటే, నెహ్రూ, ఇందిరాగాంధిలాగ 20 గంటలు సేపు దేశానికోసం, ప్రజలకోసం, నాకోసం పనిచేయాలన్న పట్టుదలతో నిర్ణయించుకొన్నాను. అందువలననే యీనాడు యింతటిదాన్ని అయ్యాను. ఇదంతా నీవు నేర్పిన పాఠమే రాధ' అని కౌగలించుకొన్నది.


"అరరే మాటల్లో గంటలు జరిగిపోవడంకూడా తెలియకుండా వుంది. రా భోజనం చేద్దువు" అని సుజాత అప్యాయంగా వడ్డించింది.

రాధ సంతోషంగా ఆరగించింది.

అంతా అయిన తర్వాత సుజాత "రాధా ఇండియాలో వున్న ఆస్తిపాస్తులు అన్ని అమ్ముకొని అంతా డబ్బు మూలంగా బ్యాంకు మూలంగా తీసుకొని వెళుతున్నాను.

కాని నీకు తెలుసుగా యీ యిల్లు నాన్నగారు వుండినది దేవాలయం లాంటిది ఎందుకో యీ యింటిని అమ్మాలంటే నాకు మనసు రావడంలేదు. రెండు రోజులు క్రిందట నీ పేరున ఈ యింటిని రిజిష్టరు చేయించాను. బావగారు. నీవు






అద్దె యింటిలో వుండడంకన్న యిక్కడే వుంటే నాకు సంతోషంగా వుంటుంది అన్నది.

సుజాత నీవు మన స్నేహానికి విలువ కట్టవద్దు. యీ యిల్లు నాకు వద్దు. నీవు నేను కలకాలం యిలా వుండాలని భగవంతుని కోరుకొంటున్నాను అని కౌగలించుకొని బాధ పడింది రాధ.

సుజాత కన్నీళ్ళు కారుస్తూ "రాధా! నీవు నన్ను ఎంతో తీర్చిదిద్దావు. ఆమేగాని వుంటే యిలా చేసి వుండేది కాదు. నీకు ఏమి యిచ్చినా ఋణం తీరదు రాధా! నన్ను నీ చెల్లెలిగా తలచేది నిజమైతే యీ చిరుకానుకను స్వీకరించు. కాదనకు రాధ మన స్నేహానికి విలువకట్టడం లేదు కలకాలం యీ స్నేహం చిగురించి పుష్పించి, ఫలించాలని నా కోరిక. కాదనకు రాధ కాదనకు' అని బాధతో అనింది.

రాధ ఏమీ మాట్లాడలేక ఎదురు చెప్పలేక పోయింది పాపం.

రాధ! రాధ! ఏమి అర్ధరాత్రి అయితేను ఏదో పరధ్యానంగా ఆలోచిస్తున్నావు అని ప్రసాదరావు అంటూ వుంటే యీ లోకానికి వచ్చి-

తన భర్తను చూచి కన్నీళ్లు తుడుచుకొని 'ఏమి లేదండి! గతస్మృతులు గుర్తుకు వచ్చింది. సుజాతలాంటి ఏక సంతగ్రాహి నాకు స్నేహితురాలుగా వుండడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పూర్వ జన్మలో యిరువురం అక్కా చెల్లెలుగా వుండే వాళ్ళము. కాని యీ జన్మలో విడిపోయి. స్నేహితులుగా వుండిపోయాము' అని అన్నది.

ప్రసాదరావు 'అవును రాధ! మీ బంధం ఏనాటిదోమరి. సుజాతకు నీవు నేను ఎన్నటా ఋణపడి వున్నాము' అని చెప్పి కొంతసేపు తర్వాత 'రాత్రి ఒక గంట కావస్తుంది పడుకో మరల ఉదయానే లేవాలి' అని రాధను పడుకో బెట్టి నిద్ర పుచ్చి తాను నిదురపోయాడు.




మేము అతి నూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు అత్యాకర్షణీయముగా, నేత్రానందకరమైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లను తయారించుచున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా అర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ అర్డరును వెంటనే గమనించి సప్లయి చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI - 638 301.

P. B. No. No. 38 Phone No. 2465